GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 192 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 01-01-2025 | పేజీలు : 3

## 4న మంత్రివర్గ సమావేశం

- కొత్త రేషన్ కార్డులు, రైతుభరోసాలపై చర్చ

**టి మీడియా, డిసెంబర్ 31,హైదరాబాద్ బ్యూరో :**



జనవరి 4వ తేదిన సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో కేబినెట్ భేటీ జరుగునుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో రైతుభరోసా, భూమిలేని పేదలకు నగదుపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దానితో పాటు కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. భూమి లేని పేదలకు రూ. 12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీనిని డిసెంబరు నెలలోనే అమలు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించినప్పటికీ అది అమలు కాలేదు. ఎస్సీ వర్గీకరణ, స్థానిక సంస్థల ఎన్నికలు లాంటి ప్రధాన అంశాలపై చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది.

# ప్రతి నలుగురులో ఒకరు

# పూర్వాంచల్ వారే

## సమూహం ఎటు మొగ్గుచూపితే అటు అధికారం

- అన్ని పార్టీలు కన్ను వారిపైనే
- హస్తినలో తూర్పు సంధ్యారాగం

**టీ మీడియా,డిసెంబర్ 31,ఢిల్లీ:**

ఎన్నికలు వచ్చాయంటే సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు ముందుకొస్తాయి. ఏ వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉంటే వారిని ఆకట్టుకోవడం కోసం ఏం చేయాలా అని అన్ని పార్టీలూ ఆలోచిస్తుంటాయి. త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పుడు ఇలాంటి సమీకరణాలతో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు సమీపిస్తున్న వేళ ఈ పట్టణ రాష్ట్రంలో వర్గాలు, ప్రాంతాలవారిగా ఓటర్లను విభజించి ఆకట్టుకునే ప్రయత్నాలు సైతం ఊపందుకున్నాయి. ఇందులో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నవారు ఢిల్లీలో నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు. నగర జనాభాలో 40 లక్షల మంది.. అంటే 24 శాతం ఈ ప్రాంతానికి చెందినవారేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో నివసించే సమూహం ఎటు మొగ్గుచూపితే అటు అధికారం కైవసమవుతుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అసలు పూర్వాంచల్ అంటే ఏంటి.. ఆ ప్రాంతం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ఢిల్లీలో ఎందుకు నివాసం ఉంటున్నారు.. గత ఎన్నికల్లో వారంతా ఏ పార్టీ వైపు మొగ్గుచూపారు.. వంటి అనేక సందేహాలు తలెత్తుతున్నాయి.

### హస్తినలో తూర్పు సంధ్యారాగం

హిందీలో 'పూర్వ్' అంటే తూర్పు అని అర్థం. పశ్చిమాన రాజస్థాన్, హర్యానా నుంచి తూర్పున బిహార్, జార?ండ్ వరకు హిందీ మాట్లాడే ప్రజలున్న భారతదేశంలో తూర్పు ప్రాంతాన్ని పూర్వాంచల్ అంటారు. ఇది ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాలు (గోరఖ్‌పూర్, వారణాసి)తో పాటు బిహార్, జార?ండ్ రాష్ట్రాల వరకు విస్తరించి ఉంది. ఇక్కడి ప్రజలు హిందీలో ఓ ప్రత్యేక యాస (భోజ్‌పురి) మాట్లాడతారు. భాష మాత్రమే కాదు, ఆహార, సంస్కృతుల్లోనూ మిగతా ప్రాంతాలతో పోల్చితే భిన్నత్వం కనిపిస్తుంది. రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్ అంతటా గోధుమ ప్రధాన ఆహారం కాగా, పూర్వాంచల్ వాసులు మాత్రం వరి అన్నాన్నే ఎక్కువగా ఇష్టపడతారు. మిగతా ప్రాంతాలతో సంబంధంలేని ప్రత్యేక పర్వదినాలు ఈ ప్రాంతంలో కనిపిస్తాయి.

సామాజిక, ఆర్థిక స్థితిగతుల ప్రకారం చూస్తే మిగతా దేశం కంటే ఈ ప్రాంతవాసుల్లో ఎక్కువ మంది దారిద్ర్యరేఖకు దిగువన కనిపిస్తారు. అందుకే దేశవ్యాప్తంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న ప్రాంతాలకు వలసపోతూ ఉపాధి వెతుక్కుంటూ ఉంటారు. భవన నిర్మాణ కార్మికుల నుంచి డ్రైవర్లు,



స్వీపర్లు, సెక్యూరిటీ గార్డులు వంటి కింది స్థాయి ఉద్యోగాల్లో వీరు ఎక్కువగా కనిపిస్తారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఇలా ఉపాధి కోసం వచ్చి నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు నగర జనాభాలో 4వ వంతు ఆక్రమించారు. అంటే ప్రతి నలుగురిలో ఒకరు ఈ ప్రాంతానికి చెందినవారని అర్థం. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలుండగా, వాటిలో 17 నుంచి 20 అసెంబ్లీ స్థానాల్లో పూర్వాంచల్ ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంది. మరికొన్ని నియోజకవర్గాల్లో గణనీయంగా ఉంది.

### పూర్వాంచలీలపై కన్నేసిన కమలదళం

ఢిల్లీలో వరుసగా రెండు పర్యాయాలు ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూ్రా%) విజయం సాధించడం వెనుక పూర్వాంచల్ ఓటర్ల పాత్రే కీలకమని గ్రహించిన భారతీయ జనతా పార్టీ (%దీజ్రీ%).. వారిని ఆకట్టుకోవడం కోసం వ్యూహాలు రచిస్తోంది. పేద, దిగువ మధ్యతరగతి జనాభా ఎక్కువగా ఉన్న పూర్వాంచల్ ఓటర్లు.. కేజ్రీవాల్ ప్రకటించే ఉచిత విద్యుత్తు, మెరుగైన ప్రభుత్వ పాఠశాలలు, మహల్లా క్లినిక్‌ల ద్వారా గల్లీల్లో లభించే వైద్యం వంటి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఆ పార్టీకి కొమ్ముకాస్తూ వచ్చారు. తమకు బలమైన ఓటుబ్యాంకుగా మారిన పూర్వాంచల్ ఓటర్లను జాబితా నుంచి తొలగించేలా బీజేపీ కుట్ర చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్న కమలనాథులు.. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకోవడం కోసం ఆ ప్రాంతానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రచారపర్వంలో రంగంలోకి దించుతున్నారు. ఈ క్రమంలో భోజ్‌పురి గాయకుడు, బీజేపీ ఎంపీ మనోజ్ తివారీతో పాటు బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని ఎన్నికల ప్రచారపర్వంలో ముందు వరుసలో నిలబెట్టింది. బిజెపి తన ఎన్‌డిఎ మిత్రపక్షాలు జెడియు మరియు ఎల్‌జెపికి కొన్ని సీట్లు ఇవ్వాలని కూడా ప్లాన్ చేసింది, తద్వారా బిహార్‌తో సంబంధం ఉన్న ఈ మిత్రపక్షాల కారణంగా పూర్వాంచలి ఓటర్లు బిజెపిలో చేరారు. బిజెపి ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బీహార్ ఉప ముఖ్యమంత్రులను మాత్రమే కాకుండా, అరవింద్ కేజ్రీవాల్‌ను ఎదుర్కోవడానికి బీహార్, తూర్పు యుపి నుండి చాలా మంది సీనియర్ ఎంపీలు ,నాయకులను కూడా రంగంలోకి దింపుతోంది. ఇదొక్కటే కాదు, బీజేపీ తమ పూర్వాంచల్ మోర్చాతో సహా అన్ని మోర్చాలకు పూర్వాంచల్ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రచార కార్యక్రమాలను అప్పగించింది. గతంలో నిర్వహించిన "చాయ్ పే చర్చ" (టీ తాగుతూ చర్చించడం) మాదిరిగా "లిట్టీ-చోఖా పే చర్చ" జరుపాలని సూచించింది. లిట్టి-చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో పేరెన్నికగల వంటకం. హైదరాబాద్ బిర్యానీ, ఆగ్రా పేటా, దక్షిణదిన ఇడ్లీ తరహాలో లిట్టి చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఇది ఎక్కడైనా కనిపించింది అంటే అక్కడ పూర్వాంచల్ వాసులు ఉన్నారని అర్థం. లిట్టీ-చోఖా మీద చర్చించడం ద్వారా ఆ ప్రాంత ఓటర్లను ఆకట్టుకోవచ్చన్నది కమలనాథుల వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో పాటు ఇదే మాదిరిగా ఓ డజను పథకాలను బీజేపీ అమలు చేయబోతోంది. ఈ కార్యక్రమాల్లో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన జాతీయ, ప్రాంతీయ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### రంగంలోకి 150 మందికి పైగా ఎంపీలు, ఎమ్మెల్యేలు

విజయానికి దారితీసే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకూడదన్నది బీజేపీ విధానం. అందులో భాగంగా పూర్వాంచల్ ఓటర్లకు దగ్గరయ్యేందుకు "పూర్వాంచల్ స్వాభిమాన్ సమ్మేళనం", పూర్వాంచల్ సాంస్కృతిక కమిటీ సంప్రదింపు ప్రచారం, "పూర్వాంచల్ సమాజ్ సంవాదం" వంటి కార్యక్రమాలలో 150 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మరియు 25,000 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ఈ కార్యక్రమాల కంటే ఈ సమాజానికి రాజకీయ భాగస్వామ్యం ఇవ్వడం ద్వారా మాత్రమే బీజేపీ లాభపడుతుందని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. అందుకే ఒక్కో బూత్‌లో కనీసం ఐదుగురు పూర్వాంచలి బీజేపీ నేతలు, కార్యకరతలను పార్టీ సిద్ధం చేస్తుంది. అలాగే 1,200 సభలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. పూర్వాంచల్ ప్రాంతంలో పట్టున్న మిత్రపక్ష రాజకీయ పార్టీలు జనతాదళ్ (యునైటెడ్), లోక్‌జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్) వంటి పార్టీలకు ఢిల్లీ అసెంబ్లీలో సీట్లు కేటాయించి పోటీ చేయించే ఆలోచనలో కూడా కమలనాథులు ఉన్నట్టు సమాచారం. ఇలా బహుముఖ వ్యూహంతో పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకుని ఈ సారి ఎలాగైనా సరే ఢిల్లీ గద్దెపై కమలం జెండా ఎగరేయాలన్న కృతనిశ్చయంతో కాషాయ పార్టీ ఉంది.

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో కుల దురహంకార దాడులు

- మల్లికార్జున ఖర్గే

**టీ మీడియా, డిసెంబర్ 31, న్యూఢిల్లీ :**



బిజెపి పాలిత రాష్ట్రాలైన హర్యానా, మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో దళితులు, ఆదివాసీలపై కుల దురహంకార దాడులు పెరిగిపోయాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు. 'ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించారు. అదేవిధంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా అట్టడుగు వర్గాల వారిని అణగదొక్కాలనే మనస్తత్వంతోనే వారిపై దాడులు జరుగుతున్నాయి' అని ఖర్గే మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ రాజ్యాంగ వ్యతిరేక పాలనలో దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలపై దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయి. నిరుపేదలు మనువాదుల కష్టాల్ని భరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. దేశంలో ప్రతి గంటకు దళిత %-% ఆదివాసి మహిళలపైనా, పిల్లలపైనా నేరాలు జరుగుతున్నాయని ఎన్‌సిఆర్‌బి లెక్కలే చెబుతున్నాయి. ఈ గణాంకాలు 2014 నుండి రెట్టింపు అయ్యాయి. ఇటీవల జరిగిన ఘటనలే వీటికి సాక్ష్యంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. 'ఇటీవల మధ్యప్రదేశ్‌లో దేవాస్ అనే దళిత యువకుడు పోలీస్ కస్టడీలో హత్యకు గురయ్యాడు. ఒడిశాలోని బాలాసోర్‌లోని ఓ ఆదివాసీ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారు. హర్యానాలోని భివానీకి చెందిన ఓ దళిత విద్యార్థిని బిఎ పరీక్షకు ఫీజు కట్టలేక ఆత్మహత్యకు పాల్పడింది. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో గర్భిణీ అయిన ఓ ఆదివాసీ మహిళ ఐసియు కోసం 100 కిలోమీటర్లు ప్రయాణించి మృతి చెందింది. ఉత్తరప్రదేశ్‌లో మూడు దళిత కుటుంబాలపై కులదురహంకార దాడులు జరగడంతో వారు వలస వెళ్లారు. అయినా అక్కడ ముజఫర్‌నగర్ పోలీసులు మౌనంగా ఉన్నారు. 140 కోట్ల మంది భారతీయుల రాజ్యాంగ హక్కుల్ని ఉల్లంఘించడాన్ని కాంగ్రెస్ అనుమతించదు. బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్‌ల రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనలపై కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుంది అని' ఖర్గే తన పోస్టులో పేర్కొన్నారు.






## కొత్త ఆశలు చిగురింపజేసే నూతన సంవత్సరం

- 2025కు ఇలా స్వాగతం పలుకుదాం
- నూతన సంవత్సరం ప్రతి ఏడాది కొత్త అనుభూతే

**టి మీడియా, డిసెంబర్ 31,హైదరాబాద్ బ్యూరో :**




రేపు ఈ రెండక్షరాల మాట ప్రతి ఒక్కరిలో ఎన్నో ఆశలు రేకెత్తిస్తుంది. నిజానికి మనిషికి ఊపిరి పోసేది రేపటి మీద ఆశ అంటే అది అతిశయోక్తి కాదు. నిన్న గతం. నేడు నిజం. రేపు కల. కలలంటే ప్రతి ఒక్కరికీ ఇష్టమే! నేను ఇది చేస్తాను అది సాధిస్తాను అంటూ అందరూ రేపటి గురించి మాట్లాడటానికి

మిగతా 3లో..

## పింఛన్ పంపిణీ చేసి - కాఫీ కలిపి

- లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చంద్రబాబు పింఛన్ పంపిణీ

**టి మీడియా, డిసెంబర్ 31,పల్నాడు :**




స్థితిని అడిగి తెలుసుకున్నారు. దుకాణం పెట్టుకునేందుకు కుటుంబానికి బీసీ కార్పొరేషన్ ద్వారా 5 లక్షల రుణం ఇవ్వాలని ఆదేశించారు. అంతకుముందు యల్లమందలోని కోదండ రామాలయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత యల్లమందలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని చాకలి నాగరాజు కుటుంబాన్ని సీఎం పరామర్శించారు. నాగరాజు కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాగరాజు కుటుంబానికి గొర్రెల షెడ్డును నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఖాళీగా ఉంటున్నామని, ఉద్యోగాలు కల్పించాలని కరుణ అనే మహిళ సీఎం చంద్రబాబుని కోరారు. ఉద్యోగాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## టికెట్ బుక్ చేసుకుని వెళ్లకపోతే మరో అవకాశం

- కోదండరామాలయంలో ఉత్సవాలు

**టి మీడియా, డిసెంబర్ 31,తిరుమల :**



వైకుంఠ ఏకాదశికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతిలో 91 కౌంటర్ల ద్వారా ప్రత్యేక దర్శనం టోకెన్లు జారీ చేస్తామని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు తెలిపారు. టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు ఈవో స్పష్టం చేశారు. రద్దీ నేపథ్యంలో భక్తులంతా టీటీడీ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య భవనంలో నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం ద్వారా భక్తుల సందేహాలకు ఈవో సమాధానం ఇచ్చారు.


### తిరుమల భక్తులకు అలర్ట్

వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా భక్తులకు 10 రోజుల పాటు వసతి కల్పించేలా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, నడక మార్గంలో దర్శనం టోకెన్లు ఇవ్వాలని భక్తులు కోరగా ఈవో సానుకూలంగా స్పందించారు. రైల్వే రిజర్వేషన్ ను 60 రోజులకు తగ్గించిన నేపథ్యంలో ఆర్జిత సేవలు బుకింగ్ సైతం రెండు నెలలకు తగ్గించాలని ఓ భక్తురాలు కోరగా పరిశీలిస్తామని అన్నారు. తిరుమలలో టీటీడీ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని, సన్నిధిలో శ్రీవారి సేవకులు, మహిళా ఉద్యోగులను నియమించాలని కోరగా.. దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఈవో వెల్లడించారు. అలిపిరి చెక్ పాయింట్ వద్ద భద్రత సిబ్బంది లగేజీని సరిగా చెకింగ్ చేయడం లేదని ఫిర్యాదులు

మిగతా 3లో..







# కోటికి చేరువలో టీడీపీ సభ్యత్వ నమోదు

- పరిటాల గ్రామం పసుపుమయం
- 90 లక్షల మైలురాయిని దాటిన టీడీపీ సభ్యత్వ నమోదు



**టి మీడియా, డిసెంబర్ 31,అమరావతి :**
టీడీపీ సభ్యత్వ నమోదుకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. ఆన్‌లైన్‌లో డిజిటల్ విధానంలో దీనిని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని నేతలు, కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పాతవారు రెన్యువల్ చేసుకుంటుండగా కొత్తవారిని చేర్చుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు 90 లక్షల మైలురాయిని దాటాయి. సీఎం, ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్టోబరు 26న ప్రారంభించారు. టీడీపీ నమోదు ప్రక్రియ గతంతో పోలిస్తే రికార్డు స్థాయిలో దూసుకుపోతుంది. ఏపీ, తెలంగాణ, అండమాన్-నికోబార్‌లలో కలిపి నూతనంగా చేరిన వారు, పాత సభ్యత్వాల్ని పునరుద్ధరించుకున్న వారు ఇందులో ఉన్నారు. త్వరలోనే కోటి సభ్యత్వాలు పూర్తి చేస్తామని తెలుగుదేశం పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నెలాఖరుతో నమోదు ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నా, కార్యకర్తల సూచనల మేరకు సంక్రాంతి వరకు పొడిగించే అవకాశం ఉందని తెలిపాయి.

### పార్టీ జెండా మోసేది కార్యకర్తలే

ఏపీలో నెల్లూరు నగరం 1,44,699 సభ్యత్వాలతో అగ్రస్థానంలో నిలిచింది. పాలకొల్లు (1,42,482), ఆత్మకూరు (1,32,610), రాజంపేట (1,29,467), కుప్పం (1,25,255), ఉండి (1,13,247), గురజాల (1,08,077), వినుకొండ (1,04,141), మంగళగిరి (1,02,771), కల్యాణదుర్గం (98,899) అసెంబ్లీ నియోజకవర్గాలు టాప్-10లో నిలిచాయి. యువత నుంచి పెద్ద సంఖ్యలో స్పందన వస్తోందని, గత 3 రోజుల్లోనే ఐదు లక్షల సభ్యత్వాలు నమోదు అయినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఈ క్రమంలోనే దివంగత నేత, పరిటాల రవీంద్ర స్వగ్రామం వెంకటాపురం కొత్త చరిత్ర సృష్టించింది. ఆ గ్రామంలో వంద శాతం ఓటర్లు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. వెంకటాపురం గ్రామం శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం నసనకోట పంచాయతీ 225 పోలింగ్ బూత్ పరిధిలో ఉంది. గ్రామ జాబితాలో మొత్తం 581 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 11 మంది మరణించారు. మిగిలిన 570 మందిలో అందరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వందశాతం టీడీపీ సభ్యత్వం తీసుకున్న మొదటి గ్రామంగా వెంకటాపురం నిలిచింది.

# పూజారులకు రూ.18,000 గౌరవ వేతనం

- అర్చకులపై కేజ్రీవాల్ వరాల జల్లు



**టీ మీడియా,డిసెంబర్ 31,ఢిల్లీ:**
ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పూజారులు, గ్రంథీలపై వరాల జల్లు కురిపించారు. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే 'పూజారీ గ్రంథీ సమ్మాన్ యోజన' కింద ప్రతి అర్చకుడికి, గురుద్వారాల్లోని గ్రంథీలకు నెలకు రూ.18,000 చొప్పున గౌరవ వేతనంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ మంగళవారం నుంచి ప్రారంభం అవుతుందని, కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ ఆలయంలో తానే ఈ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షిస్తానని అరవింద్? కేజ్రీవాల్? తెలిపారు.

### అడ్డుకుంటే మహాపాపం!

పనిలోపనిగా బీజేపీపై అరవింద్? కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. మహిళా సమ్మాన్ యోజనను బీజేపీ ఆపాలని చూస్తోందని విమర్శించారు. అదే విధంగా ఈ 'పూజారీ గ్రంథీ సమ్మాన్ యోజన' పథకాన్ని కూడా అడ్డుకోవాలని చూస్తే వారికి మహా పాపం తగులుతుందని వ్యాఖ్యానించారు.

### ఇమామ్‌ల ఆందోళన

మరోవైపు, తమకు నెలవారీగా అందిస్తామన్న గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలంటూ మసీదుల ఇమామ్‌లు సోమవారం ఢిల్లీలోని అరవింద్? కేజ్రీవాల్ నివాసం బయట ఆందోళనలకు దిగడం గమనార్హం.

### ఆర్థిక సాయం చేయండి: సిసోదియా

ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా ప్రజలకు ఓ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు ఆర్థిక సాయం చేయాలని నేరుగా ప్రజలను కోరారు. ఢిల్లీలోని జంగ్‌పుర అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి దిగిన సిసోదియా ప్రజల మద్దతు కోరుతూ, ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫాంను ప్రారంభించారు. దీని ద్వారా తనకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
ప్రస్తుతం నేను ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగాను. మీ మద్దతుతో ఇన్నాళ్లు విజయం సాధిస్తూ వచ్చాను. ఈసారి కూడా మీ సహకారం నాకు కావాలి. దయుంచి నాకు ఆర్థిక సాయం చేయండి. మీరు అందించే విరాళం ఢిల్లీలో ఉద్యోగ, విద్యా పురోగతికి ఉపయోగపడుతుంది' అని మనీశ్? సిసోదియా పేర్కొన్నారు.

# అంగన్వాడీ వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- సమ్మె కాలపు జీతం చెల్లించాలి
- సిఐటియు అధ్యక్షురాలు డి.పాపారాణి



**టి మీడియా,డిసెంబర్ 31, కామేపల్లి :**
అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26,000 లు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10,00,00 లు అందించాలని కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిఐటియు అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి కోరారు.మంగళవారం కామేపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.10,00,00లు అందించాలని అన్నారు.అంగన్వాడీ టీచర్లకుబిఎల్ వో డ్యూటీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న టిఏ,డిఏ లను అందించాలని తెలిపారు.డ్యూటీలో కానీ,ఆరోగ్య సమస్యలతో ఉద్యోగం కోల్పోయిన వారి కుటుంబంలో తక్షణమే ఉద్యోగం కల్పించాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం టాయిలెట్స్,త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం తక్షణమే కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రతినిధులు ఎస్.వసంత,ఎస్. సత్యవతి,వై.జ్ఞానమ్మ,పి. ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.


# మాజీ అడ్వకేట్ జనరల్ జన్మదిన వేడుకలు



**టీ మీడియా డిసెంబర్ 31 ఆత్మకూరు :**
అమరచింత మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అమరచింత పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ ప్రణయ్(కార్డియాలజిస్ట్) ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సి పి ఆర్ చేసి ప్రజలకు అవగాహన కల్పించి పట్టణ,మండల ప్రజలకు బీపీ,షుగర్, ఈసీజీ , టుడికో తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి వాటికి సంబంధించిన మందులు, ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఉచిత గుండె వైద్య శిబిరంలో పాల్గొన్న పండ్లు, బ్రెడ్లు, దుప్పట్లు పంపిణీ చేసిన అమరచింత మునిసిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శ్రీ దేశాయ్ ప్రకాష్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ ప్రణయ్ , ఈ కార్యక్రమంలో ఎస్ ఏ రాజు, నరసింహులు గౌడ్ బాలరాజు, మహేందర్ రెడ్డి రాజేందర్, నేర్వరాజు వెంకటయ్య, కలంపాష, సర్దార్ మైపాల్ మరియు అమరచింత ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రూ.1500 కోసం గొడవ

- కత్తితో దాడి - ఒకరు మృతి



**టీ మీడియా,డిసెంబర్ 31,తిరుపతి:**
అప్పు చెల్లించమన్నందుకు కత్తితో దాడి చేసి ఒకరిని హత్య చేశారు. మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ఘటన తిరుపతిలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్లో జరిగింది. మంగళవారం ఉదయం చోటు చేసుకున్న ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

### రూ.1500 కోసం వాగ్వాదం

ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్లో మహబూబ్? భాషా టమటా హెూల్ సేల్ దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే నిమ్మకాయల వీధికి చెందిన రుద్ర అనే వ్యక్తి మహబూబ్ భాషా అనే వ్యక్తి దగ్గర రెగ్యులర్?గా కూరగాయలు తీసుకెళ్తుంటాడు. అదే క్రమంలో తన నుంచి తీసుకెళ్లిన టమాటాల బాకీ రూ.1500 చెల్లించాలని రుద్ర అనే వ్యక్తిని మహబూబ్? భాషా కోరారు. బాకీ తీర్చాలని మహమూద్ భాషా అడిగేసరికి పది మందిలో అప్పు అడుగుతావా అంటూ ఆగ్రహానికి గురైన రుద్ర వాగ్వాదానికి దిగాడు. దీంతో రుద్ర మహబూబ్ సాహెబ్‌పై దాడికి పాల్పడగా అతని వద్ద పని చేసే అజంతుల్లా (38) అడ్డుకున్నారు.స్థానికులు నచ్చజెప్పడంతో అక్కడినుంచి వెళ్లిపోయిన రుద్ర కత్తి తీసుకుని తన అనుచరులతో తిరిగి మార్కెట్?కు వచ్చాడు. మార్కెట్?కు వచ్చిన రుద్ర ఆగ్రంతో వారిపై దాడి చేశాడు. ఈ క్రమంలో మహబూబ్? భాషాతో పాటు దాడిని అడ్డుకున్న కూలి అజంతుల్లా తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలిస్తుండగా అజంతుల్లా మృతి చెందాడు. గాయపడిన మహమూద్ భాషాను సమీపంలోని ఓ ప్రైవేట్? ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తిరుపతి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. నిదితుడు రుద్రని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మళ్లీ మొదలైన హైడ్రా కూల్చివేతలు

- గచ్చిబౌలిలో నిర్మాణాలు నేలమట్టం



**టి మీడియా, డిసెంబర్ 31,హైదరాబాద్ బ్యూరో :**
గచ్చిబౌలిలోని ఖాజాగూడ భగీరథమ్మ చెరువులో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. చెరువు ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లోని నిర్మాణాలను హైడ్రా సిబ్బంది కూల్చేశారు. ఖాజాగూడ సర్వే నంబరు 18 ఎఫ్?టీఎల్, బఫర్‌జోన్‌లో తొమ్మిది ఎకరాలు, ఏడు గుంటల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. కాగా వాటిని ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువును పరిశీలించారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పరిశీలించి 20కి పైగా దుకాణాలను అధికారులు తొలగించారు. కూల్చివేలత నేపథ్యంలో భారీ బందోబస్తు చేపట్టారు. మరోవైపు నోటీసు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలు కూల్చేయడంపై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత తక్కువ సమయంలో ఎలా ఖాళీ చేయాలంటూ వాపోయారు.



# ఎంపీడీవో పదవి విరమణ సన్మానం

**టీ మీడియా, డిసెంబర్ 31,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో శ్రీమతి ఎస్ బి సుజాత పదవీ విరమణ మహోత్సవం వేడుకలను సంబంధిత అధికారులతో మంగళవారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ సందర్భంగా ఎస్ బి సుజాత మాట్లాడుతూ ఉద్యోగపరంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాను. కానీ ఇలా ప్రజలకు సేవ చేసే అధికారినిగా ఉండి ఇవాళ పదవి విరమణ చేస్తున్నందుకు చాలా బాధగా ఉందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, అమరచింత ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, స్థానిక వివిధ పార్టీల రాజకీయ నాయకులు మరియు వారి కుటుంబ సభ్యులు అయినా వారి పెద్ద కుమారుడు రమేష్ ఆయన భార్య సంగీత, మనుమడు అయాన్, చిన్న కుమారుడు విగ్నేష్ ఆయన భార్య శ్రీవిద్య, కూతురు ఆర్యగౌని, కూతురు అవంతిక, అల్లుడు రూపేష్, మనుమరాలు రియా, మనుమడు రాయన్, వారితో పాటు బంధువులు బోరింగ్ శ్రీనివాస్ దంపతులు వారి తల్లిదండ్రులు శ్రీమతి శ్రీ బోరింగ్ ఎల్లయ్య. వరలక్ష్మి. మల్లేష్. నిఖిలేష్ సుప్రియ. నియా జయశ్రీ. ప్రహ్లాద్ . యశ్వంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి పై హత్యాయత్నం



**టీ మీడియా,డిసెంబర్ 31,గోదావరిఖని :**
పెద్దపల్లి జిల్లా,గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ స్టేడియంలో మంగళవారం పట్టపగలే ఓ యువకుడి పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు.వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి,తెలిపిన వివరాల ప్రకారం..స్థానిక వినోభా నగర్ కు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తిపై పాత కక్షల నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు మాట్లాడుకుందామని,పిలిచి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో విచక్షణ రహితంగా దాడి చేశారు.శ్రీనివాస్ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీ సులు,కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.సంఘటనకు సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం



**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అధ్యయ నం మరియు విచారణ కొరకు ఏక సభ కమిషన్ను నియమించడం జరిగింది. కమిషన్ సభ్యులు హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ .జస్టిస్ శామీం అత్తారు మంగళవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు ఎస్సీ వర్గీకరణ విచారణకు హాజరైన సందర్భంలో వివిధ మండలాల, నుంచి జిల్లాల నుంచి, ఆయా దళిత సంఘాలు ,ప్రజాప్రతినిధులు ఎస్సీ సామాజిక వర్గానికి వర్గీకరణ అవసరము అని ముక్త కంఠంతో రిప్రజెంటేషన్ ఇచ్చి వారి యొక్క అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది. పెబ్బేరు మండలం నుండి పెద్దింటి పద్మ వెంకటేష్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు , మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కర్ణ శ్రీ సాయినాథ్, శ్రీరంగాపూర్ కురుమూర్తి లెక్చరర్, మాల్లెపల్లె మాజీ ఎంపీటీసీ గుడిసె లావణ్య మొగులయ్య, విజయ్ మోహన్, సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ,గంధం నాగరాజు వారి అభిప్రాయాన్ని కమిషన్ ముందు వెల్లడించినారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు దళిత సంఘాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి


- ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ని కలిసి వినతి



**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :**
ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిని ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేల రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు ఎస్సీ వర్గీకరణ మీద బహిరంగ విచారణకు వచ్చేసిన డాక్టర్ జస్టిస్ షామీమ్ అక్తర్ ని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో కలిసి తెలంగాణ రాష్టంలో ఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలనీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజ్జపాగ లక్ష్మణ్ , మహాజన సోషలిస్టు పార్టీ వనపర్తి జిల్లా కన్వీనర్ ,గంధం గట్టయ్య ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, మంద నరసింహ, మహాజన సోషలిస్టు పార్టీ వనపర్తి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ, నాన్న..సారీ.. నేను వెళ్లిపోతున్నా

- కన్నీళ్లు పెట్టిస్తున్న విద్యార్థి సూసైడ్ నోట్



**టి మీడియా, డిసెంబర్ 31, కరీంనగర్:**
సైబర్ నేరాలకు ఓ విద్యార్థి బలయ్యాడు. బంగారు భవిష్యత్ ఉన్న యువకుడు సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయి తనువు చాలించాడు. తల్లిదండ్రులకు తెలిస్తే.. ఏమంటారనే భయంతో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎదిగిన కొడుకు.. కళ్ల ముందే చనిపోవడంతో పేరెంట్స్ తట్టుకోవడం లేదు. కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి సృజన్ ఉమా దంపతుల పెద్ద కుమారుడు రిషి వర్ధన్ డిప్లొమా పూర్తి చేశాడు. పై చదువులో కోసం ప్రిపేర్ అవుతున్నాడు. చదువులో మంచి ప్రతిభను చాటుతున్నాడు. ఇటీవల ఈ విద్యార్థికి టెలిగ్రామ్‌లో వచ్చిన మెసేజ్‌ను ఓపెన్ చేశాడు. మా కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలు డబుల్ వస్తాయని ఆశ చూపారు. మొదటగా 5000, 6000, 25000, 65000 వరకు పెట్టాడు. తరువాత 1,50,000 ప్రాఫిట్ చూపించారు.మరిన్ని డబ్బులు పెడితే.. మరిన్ని డబ్బులు వస్తాయని మాయ మాటలు చెప్పారు. ఇది నమ్మి మరింత పెట్టుబడి పెట్టాడు. మోసగాళ్లు రూ.2.50 వేలు కడితే మీ డబ్బులు రిఫండ్ చేసుకోవచ్చని చెప్పారు. అయితే కొద్దీ నిమిషాల్లో అకౌంట్లో అప్పటికే డబ్బులు పూర్తిగా అయిపోయాయి. ప్రాఫిట్ డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వలేదు చాలా సార్లు ప్రయత్నం చేశాడు. ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో మోసపోయానని గుర్తించారు. ట్రాన్స్ఫర్ చేసిన డబ్బులు మొత్తం లాగేసుకున్నారు.అయన అకౌంట్ నిల్‌గా మారిపోయింది. గమనించిన రిషివర్ధన్ తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక మానసికంగా ఇబ్బంది పడ్డారు. డబ్బుల పోయిన విషయం గురించి బాగా ఆలోచించాడు. అయితే ఆత్మహత్య కు ముందు.. ఓ సుసైడ్ నోట్ రాశాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్కూల్ నుండి వచ్చిన తమ్ముడు కిటికీలో నుండి చూడడంతో అన్న ఉరివేసుకున్నాడని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి హాస్పటల్‌కు తరలించే లోపే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కన్నా కొడుకు విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అమ్మ నాన్న నేను మోసపోయాను నా చావుకు ఎవరు కారణం కాదని సూసైడ్ నోట్లో రాసి చనిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు రోదనలు మిన్నంటాయి. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వీణవంక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి మెసేజ్‌లు నమ్మవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పండగలా పింఛన్ల పంపిణీ


- జియో ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్న అధికారులు
- 80 శాతానికిపైగానే పంపిణీ పూర్తి



**టి మీడియా, డిసెంబర్ 31,అమరావతి :**
ఏపీలో ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. రాష్ట్రంలో 63,77,943 మందికి గాను రూ.2717 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో 31నే ఈ కార్యక్రమం చేపట్టింది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పెన్షన్ డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే దీనిని చేపట్టారు. 83.45 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తయింది. ఉదయం 10 గంటలకు సమయానికి 53,22,406 మందికి రూ.2256 కోట్లు పంపిణీ చేశారు.లబ్ధిదారుల ఇళ్లను జియో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు పరిశీస్తున్నారు. ఇళ్ల వద్దే పెన్షన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జియో ట్యాగింగ్ ద్వారా తెలుసుకుంటున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జియో ట్యాగింగ్ విధానాన్ని తీసుకొచ్చింది.మరోవైపు ప్రజాప్రతినిధులు ఇంటిటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెల్లవారుజాము నుంచే స్థానిక అధికారులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్? అందించారు. ఈ సందర్భంగా ప్రతి నెలా పెన్షన్ అందుతుందా లేదా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ రెండో వార్డులో పర్యటించి పెన్షన్ అందజేశారు. వార్డులోని ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భర్త చనిపోయిన 15 రోజుల్లోనే వితంతులకు పెన్షన్ అందిస్తున్నామని అరిమిల్లి చెప్పారు.
: కృష్ణా జిల్లా గుడివాడలో స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 11 వార్డులో ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పౌజ్ పింఛన్ అందించారు. ప్రజాసంక్షేమానికి కూటమి సర్కార్ కట్టుబడి ఉందని రాము స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పెన్షన్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎనిమిదో వార్డులో తెలుగుదేశం ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

- బీజీవీఎస్,బీఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం



**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం ఇందిరాపార్క్ ప్రక్కన గల కృష్ణవేణి ప్రైవేట్ హై స్కూల్ యాజమాన్యం నిర్వహణ నిర్లక్ష్యం కారణంగా మంగళవారం మున్సిపల్ అధికారులు స్కూల్ నీ సీజ్ చేయడం జరిగింది.స్కూల్ సీజ్ పై యాజమాన్యం తీరు ఆశ్చర్యానికి గురి చేస్తుంది. విద్యార్థుల విలువైన చదువును, భవిష్యత్తును గాలికొదిలేసి పట్టనట్టు, స్కూల్ విద్యార్థినీ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కృష్ణవేణి హై స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలు రాము,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ స్వామి, బిజివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ వారు ప్రభుత్వాన్ని కోరారు. తాము పడ్డ కష్టం మా పిల్లలు పడొద్దని తల్లి తండ్రులేమో తమ పిల్లల బంగారు భవిష్యత్తు బాగుండాలని తమ రక్తాన్ని చెమటగా మార్చి వేలకు, వేల రూపాయలను ఫీజుల రూపంలో ఆయా ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలకు తగలెస్తూ, తమ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని తల్లితండ్రులు ఊహల్లో మేడలు కట్టుకుని, పిల్లల బంగారు భవిష్యత్తే కలగా తల్లి తండ్రులు బ్రతుకుతుంటే, తల్లితండ్రుల ఆశలను ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఆసరాగా తీసుకుని, వారి నుంచి వేలకు, వేల రూపాయాలను ఫీజుల రూపంలో దండుకోవడమే లక్ష్యంగా విద్యను వ్యాపారంమనే ధ్యేయంగా కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం తీరు వ్యవహారంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రధానంగ స్కూల్ మొదటి నుండి కూడా కనీస వసతులు లేకుండానే యాజమాన్యం తరగతుల నిర్వహణ చేపడుతూ వస్తావున్నారు .ప్రభుత్వ నిభందనలను తుంగలో తొక్కి, కనీస భద్రతా ప్రమాణాలు జాగ్రత్తలు లేకుండా స్కూల్ నడుపుతున్నారని వారు అన్నారు.అదేవిధంగా టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి చాలి చాలని జీతాలు ఇస్తూ, ఏ ఒక్క టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఇన్సూరెన్సు కల్పించకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నా, కృష్ణవేణి స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండు చేశారు. ముఖ్యంగ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గరపడుతుంది కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు త్వరితగతిన స్పందించి కృష్ణవేణి ప్రైవేట్ హై స్కూల్ లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల విలువైన చదువుకు నష్టం జరగకుండా చూడాలని జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తూ, నేడు జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని గారికి వినతి పత్రం అందించడం జరిగింది. వారిలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి చిట్యాల రాము, పట్టణ అధ్యక్షులు రవి గౌడ్, మండల అధ్యక్షులు అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**టీ మీడియా ,డిసెంబర్ 31, ఆత్మకూరు:**
దేవరకద్ర నియోజకవర్గంలోని హాజిలా పూర్, కౌకుంట్ల మండలం అప్పంపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న విధానం పరిశీలించారు .ఇందిరమ్మ ఆప్ లో ఏ విధంగా లబ్దిదారుల వివరాలు నమోదు చేస్తున్నా రో పరిశీలించారు. సర్వే లో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివరాలు నమోదు చేయాలని,సర్వే ను వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు.

# అరెస్టు చేయొద్దు

- క్వాష్ పిటీషన్‌పై ముగిసిన వాదనలు



**టి మీడియా, డిసెంబర్ 31,హైదరాబాద్ బ్యూరో :**
ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో నిబంధనలు ఉల్లంఘించి విదేశీ సంస్థకు ప్రభుత్వ సొమ్మును చెల్లించారన్న ఫిర్యాదుతో.. మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. క్వాష్ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో వాడీవేడిగా వాదనలు జరిగాయి.. వాదనలు ముగిసిన అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.. అంతేకాకుండా.. క్వాష్ పిటీషన్ పై తీర్పు వచ్చేంత వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది.కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ప్రభుత్వం తరపున %ూ+% సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించగా.. కేటీఆర్ తరపున సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు.. ఎందుకు కేసు పెట్టారని హైకోర్టు ప్రశ్నించింది.. 14 నెలల క్రితం నేరం జరిగిందని ..ఐపీసీ కింద కేసు నమోదు చేశారని కోర్టుకు చెప్పారు కేటీఆర్ న్యాయవాది.. విదేశీ సంస్థ పేరు ఏంటి అని ప్రశ్నించిన హైకోర్టుకు.. వివరాలు వెల్లడించారు.. 13(1)(%ఋ%) సెక్షన్ అసలు వర్తించదని.. డబ్బుల ద్వారా లబ్ధిపొందింది కేటీఆర్ కాదంటూ తెలిపారు. కేటీఆర్‌పై ఐదు ఆరోపణలు చేశారు.. నిధులు చేరిన నిందితుల జాబితాలో చేర్చలేదన్నారు. థర్డ్ పార్టీ లబ్ధిపొందిందని చెబుతున్నారు..కానీ థర్డ్ పార్టీ ఎవరో ఎఫ్ఐఆర్‌లో చెప్పలేదన్నారు. అప్పటి మంత్రిగా ఫైల్‌పై సంతకం చేసినందుకు కేసులో నిందితుడిగా చేర్చారన్నారు. అరవింద్‌కుమార్ ఫైల్ పెట్టారు..కేటీఆర్ సంతకం చేశారన్నారు. అగ్రిమెంట్ చేసుకుంటే తప్పు ఎలా అవుతుందన్న సిద్ధార్థ్ దవే.. విదేశీ సంస్థతో ఒప్పందం చేసుకోవద్దనే నిబంధన ఉందా అని ప్రశ్నించారు. ఐపీసీ 405, 409పై సుప్రీం తీర్పులను కోర్టులో ప్రస్తావించిన కేటీఆర్ న్యాయవాది..

కేటీఆర్‌పై కేసును క్వాష్ చేయాలని కోరారుసుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కేటీఆర్ రూల్స్‌కి విరుద్ధంగా నిధులు దుర్వినియోగం చేశారన్నారు. ప్రభుత్వ ఒప్పందాలు అన్ని బిజినెస్ రూల్స్ ప్రకారం ఫాలో అవ్వాలని.. కానీ అలా జరగలేదన్నారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఇప్పటికే ఈడి నోటీస్ ఇచ్చిందని తెలిపారు.

## మీ రాజకీయాల కోసం చిత్ర పరిశ్రమను వాడుకోవద్దు

- కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజు రియాక్షన్ ఇదే



**టీ మీడియా, డిసెంబర్ 31,హైదరాబాద్ బ్యూరో :**
సంధ్య థియేటర్ తొక్కిలాస ఘటన సినిమా ఇండస్ట్రీతోపాటు.. రాజకీయాలను సైతం కుదిపేస్తోంది.. అల్లు అర్జున్ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.. ఈ తరుణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కావాలనే అల్లు అర్జున్ ను అరెస్టు చేశారని.. కక్షపూరితంగా వ్యవహరించారంటూ విమర్శలు చేస్తున్నారు.. ఇటీవల సినీ ఇండస్ట్రీలోని ప్రొడ్యుసర్లు, డైరెక్టర్లు, పలువురు నటులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన విషయం తెలిసిందే.. ఈ భేటీపై కూడా స్పందించిన కేటీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం అంటూ ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు.సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదని.. ఇది అందరికీ తెల్సిందేనంటూ దిల్ రాజు పేర్కొన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామజిక సంక్షేమానికి, తమ బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి కాంక్షించారన్నారు.హైదరాబాదును గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్ గా తీర్చదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని తెలుగు చిత్ర పరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించడం జరిగిందన్నారు. అనవసర వివాదాల్లోకి తెలుగు చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని సూచించారు. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరిని కోరుతున్నామని దిల్ రాజు పేర్కొన్నారు.లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నామంటూ దిల్ రాజు ప్రకటనలో పేర్కొన్నారు.

## టికెట్ బుక్ చేసుకుని వెళ్లకపోతే మరో అవకాశం

(మొదటి పేజీ తరువాయి...)
అందాయి. ఆన్‌లైన్ లక్కీడిప్ లో ఇద్దరికి కాకుండా ముగ్గురికి అవకాశం కల్పించాలని కోరగా కష్టమని స్పష్టం చేశారు.శ్రీవారి దర్శనం టికెట్లు బుక్ చేసుకుని రాలేనప్పుడు, ఆ టికెట్లను అదే నెలలో మరో రోజు అనుమతించాలని చేసిన విజ్ఞప్తిని ఈవో సున్నితంగా తిరస్కరించారు. అన్ని రోజుల్లో అన్ని స్లాట్లు బుక్ అయి ఉంటాయి కాబట్టి వీలు కాదన్నారు.
తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో జనవరి నెలలో నాలుగు రోజుల పాటు పలు విశేష ఉత్సవాలు జరగనున్నాయి. జనవరి 4, 11, 18, 25వ తేదీల్లో ఉదయం శ్రీసీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం తిరిగి సాయంత్రం 5 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహించనున్నారు.జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు ఉంటాయి. జనవరి 13న పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం 8.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం, జనవరి 14న పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు టీటీడీ వెల్లడించింది. అమావాస్య సందర్భంగా జనవరి 29న ఉదయం 8 గంటలకు సహస్ర కలశాభిషేకం నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవ ఉంటుంది.

## పూర్తిగా విద్వేషపూరిత వ్యాఖ్యలు

- ముఖ్యమంత్రి పినరయి విజయన్



**టీ మీడియా, డిసెంబర్ 31, తిరువనంతపురం :**
కేరళను 'మినీ పాకిస్థాన్' అంటూ మహారాష్ట్ర మంత్రి నితీష్ రాణె చేసిన వ్యాఖ్యలను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్య 'పూర్తిగా విద్వేషపూరితం', 'తీవ్రంగా ఖండించదగినది' అని పేర్కొన్నారు. "లౌకికవాదం, మత సామరస్యానికి కంచుకోట అయిన కేరళకు వ్యతిరేకంగా సంఘ్ పరివార్ నిర్వహించే విద్వేష ప్రచారాలను ఈ వ్యాఖ్య ప్రతిబింబిస్తోంది. కేరళపై జరిగిన ఈ హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. సంఘ్ పరివార్ ద్వేషపూరిత ప్రచారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఏకం కావాలని పిలుపునిస్తున్నాము" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.నితీష్ రాణె ఫడ్నవీస్ ప్రభుత్వంలో మత్స్య, ఓడరేవుల అభివృద్ధి శాఖలను నిర్వహిస్తున్నారు. ఓ బహిరంగసభలో కాంగ్రెస్ నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలను ఉద్దేశించి నితీష్ రాణె మాట్లాడుతూ%ఔ% కేరళ మినీ పాకిస్థాన్ అయినందునే వయనాడ్ నుండి వారిద్దరూ ఎంపిలుగా ఎన్నికయ్యారని అన్నారు. ఉగ్రవాదులంతా వారికి ఓటేసారని అన్నారు.ఈ వ్యాఖ్యలపై విజయన్ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఘాటుగా స్పందించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడతానని రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ఓ మంత్రి, దేశంలో భాగమైన ఓ రాష్ట్రాన్ని పాకిస్థాన్ అని, అక్కడి ప్రజలను ఉగ్రవాదులు అని ప్రస్తావించడమేమిటని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అతుల్ లోంధే ప్రశ్నించారు. మంత్రి పదవిలో కొనసాగే హక్కు ఆయనకు ఉందా? చెప్పాలని ప్రధాని నరేంద్రమోడీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌లను నిలదీశారు.ఇటువంటి వ్యాఖ్యలను సమర్థిస్తున్నారా? లేదా? అనేది బిజెపి స్పష్టత నివ్వాలని, భారత దేశానికి, కేరళ ప్రజలకు బిజెపి సమాధానం చెప్పాలని ఎన్‌సిపి (శరద్ పవార్ వర్గం) అధికార ప్రతినిధి క్లైడ్ క్రాస్టో దుయ్యబట్టారు. ఈ వ్యాఖ్యలు అవమానకరమని ఆయన పేర్కొన్నారు.



## మల్లాపురం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**టీ మీడియా, డిసెంబర్ 31, ఆత్మకూర్:**
ఆత్మకూరు మండల కేంద్రంలో తొలి రోజు గ్రామోత్సవ సేవలో భాగంగా పట్టణపుర వీధుల గుండా ఊరేగింపులో పాల్గొన్న ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన ఆలయ ముఖ్య పూజారి పీవీఎస్ శర్మ. ఉదయం నుండి శోభాయమానంగా ఉత్సవం లో అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, వెంకటేశ్వర స్వామి, సీతారామ లక్ష్మణస్వామి సమేతంగా ఉన్న విగ్రహాలకు ఊరేగింపు కొనసాగింది. ముఖ్యంగా ఆలయ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం కోలాట నృత్య కళాకారుల నాట్యము చాలా అధ్బుతంగా అందులో( శిశు ) చిన్నారులతో మహిళా సంఘ సభ్యులతో కోలాట నృత్యం అద్భుతంగా ప్రదర్శించారు. ముఖ్యంగా వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ అధ్యక్షుడు కె.బాలేశ్వరయ్య సేవలు అందరూ కొనియాడారు మహిళలు అందరికీ ఆలయం వద్దకు చేరవేసేందుకు బస్సులు ఏర్పాటు చేసిన విశ్వభారతి స్కూల్ యాజమాన్యానికి పాండురంగస్వామి భజన పరులకు, ఆలయ మహిళలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్మన్ గాయత్రీ రవికుమార్ దంపతులు,ఫ్లోర్ లీడర్ అశ్వనీ కుమార్, మండల వైస్ ప్రెసిడెంట్ కోటేశ్, బాలకిష్టాపూర్ సర్పంచ్ తుకారాం, అయ్యప్ప విగ్రహ దాత బంగారు భాస్కర్, విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు డి.కె ప్రకాష్, బ్రాహ్మణ అధ్యక్షులు డి.శ్రీనివాస్ రావు పట్టణ వర్తక సంఘ అధ్యక్షులు యాదగిరి శెట్టి మాజీ సర్పంచ్ రాములు మాజీ ఎమ్.పి.టి.సి డి.వెంకటనరశింహరావు, ఆలయ ముఖ్యాలు రాఘవన్, కిషోర్ కోరికను మన్నించి విచ్చేసిన విలేఖర మిత్రుల కు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా కార్యక్రమంను సవ్యంగా ముందుకు సాగుటకు సహకారాన్ని అందచేసిన పోలీసు కి పాల్గొన్న భక్త వర్యులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ స్వామి వారి అనుగ్రహం సంపూర్ణంగా వుండాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త ఆశలు చిగురింపజేసే నూతన సంవత్సరం

(మొదటిపేజీ తరువాయి...)
ఎక్కువగా ఇష్టపడతారు. నూతన సంవత్సరం గురించి కొన్ని విషయాలు ఇప్పుడు మాట్లాడుకుందాం.

### అనుభవాలే జ్ఞాపకాలు

కొత్త ఏడాదిలోకి ప్రవేశించే ముందు పాత సంవత్సరంలో మనం సాధించింది ఏమిటి అని ఒక్కసారి ఆలోచించుకోవాలి. చేసిన పొరపాట్లను దిద్దుకుంటూ, పంచుకున్న మంచిని పెంచుకుంటూ ముందుకు సాగాలి. పాత సంవత్సరంలో మనకు కలిగిన అనుభవాలే జ్ఞాపకాలుగా మార్చుకుంటూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాలి. తప్పులు ఎవరైనా చేస్తారు కానీ సరిదిద్దుకున్నవారే గొప్పవారు. ఒక్కసారి పాత సంవత్సరంలో మనం సాధించిన విజయాలను గుర్తు చేసుకుని స్ఫూర్తిని పొందాలి. పొందిన ఓటమికి కారణాలు గుర్తించి అవి పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలి.

### ఈ నిర్ణయాలు తీసుకుందాం

వీలయితే న్యూ ఇయర్ రోజు మీకు నచ్చని మీ అలవాటును వదిలి పెట్టడానికి ప్రతిజ్ఞ చేయండి. కొత్త ఏడాదిలో ఎన్నో రోజులుగా మీరు సాధించాలని అనుకుంటున్న మీ చిరకాల స్వప్నాన్ని నిజం చేసుకోడానికి దృఢ సంకల్పం చేసుకోండి. బంధు మిత్రులతో ఆనందంగా గడపండి. మంచి విషయాలు షేర్ చేసుకోండి. పెద్దల ఆశీర్వాదాలు ఎంతో ముఖ్యం. వారి ఆశీర్వాదాలు తీసుకోండి. ఇక మీకు అంత మంచే అన్న విశ్వాసం మీ మనసుకే తెలుస్తుంది.

# కొడాలి నాని అనుచరుడు కాళీ అరెస్టు

- టీడీపీ కార్యాలయం సూత్రధారి



**టీ మీడియా, డిసెంబర్ 31,గుడివాడ:**
మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నేత కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని గుడివాడ పోలీసులు అరెస్ట్ చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో గుడివాడ టీడీపీ కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీని కీలక సూత్రధారిగా పోలీసులు గుర్తించి అతడిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఈ కేసులో 13 మంది వైఎస్సార్సీపీ కార్యకర్తలు అరెస్టై రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా కాళీని అస్సాంలో గుడివాడ పోలీసు బృందాలు పట్టుకున్నాయి.గడ్డం గ్యాంగ్ ముసుగులో అరాచకాలు: వైఎస్సార్సీపీ హయాంలో గడ్డం గ్యాంగ్ ముసుగులో నిందితులు అరాచకాలకు పాల్పడ్డారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా 2022 డిసెంబర్ 25వ తేదీన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టీడీపీ కార్యాలయంపై పెట్రోల్ ప్యాకెట్‌లతో దాడులకు తెగబడ్డారు. ఈ విషయంపై నమోదైన కేసులో ఇప్పటి వరకు 13 మంది కాళీ అనుచరులను ఇటీవల గుడివాడ వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.అయితే ప్రధాన నిందితుడు కాళీ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. అతడు ఈశాన్య రాష్ట్రమైన అస్సాం వెళ్లి అక్కడ చేపల వ్యాపారం చేస్తున్నట్లుగా పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. వెంటనే కాళీ కదలికలపై నిఘా ఏర్పాటు చేసి మంగళవారం అరెస్ట్ చేశారు. త్వరలోనే నిందితుడిని గుడివాడకు తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచే అవకాశముంది. కొడాలి నాని అరెస్ట్ అయ్యే అవకాశం: మరోవైపు ఇదే కేసులో మాజీ మంత్రి కొడాలి నాని సైతం అరెస్ట్ అయ్యే అవకాశముంది. గతంలో అరెస్టయిన 13 మంది నిందితులను గుడివాడ పోలీసులు రెండు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలో వారు కొడాలి నాని ఆదేశాల మేరకే దాడులకు పాల్పడ్డామని విచారణలో వెల్లడించినట్లు సమాచారం. వారి మాటల్లో వాస్తవాలు ఉన్నట్లు రుజువైతే కొడాలి నానిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది.

# కూర్చుని పైకి లేవలేకపోతున్నారా?

- శరీర బలాన్ని తెలుసుకోవడానికి సింపుల్ టెస్టులు



**టి మీడియా, డిసెంబర్ 31,ఆరోగ్యం :**
మీరెంత బలవంతులు? ఈ విషయాన్ని ఎప్పుడైనా తెలుసుకోవటానికి ప్రయత్నించారా? దానికేముంది ఎంత బరువెత్తితే అంత బలవంతులమని అనేస్తుంటారు. కానీ ఈ పరీక్ష అంత కచ్చితమైంది కాదని నిపుణులు అంటున్నారు. చురుకుగా, గాయాల పాలు కాకుండా ఎంత బాగా కదులుతున్నారనేది నిజమైన బలాన్ని తెలుపుతుందని వివరిస్తున్నారు. అయితే, బలాన్ని తెలుసుకోవటానికి కొన్ని పరీక్షలు మనకు తోడ్పడతాయని వెల్లడిస్తున్నారు. వీటిని అంచనగా తీసుకుని మొత్తం శరీర బలాని తెలుసుకోవచ్చని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ పరీక్షలేంటో తెలుసుకుని మీరూ ఓసారి ట్రై చేయండి.

### పిడికిలి పట్టు

మన పిడికిలి పట్టుతో బలాన్ని లెక్కించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరకులు మోసుకురావటం, బరువైన వస్తువులను జరపటం, చేత్తో పట్టుకునే పరికరాలతో పనిచేయటం వంటి పనులకు పిడికిలి ఎంతో తోడ్పడుతుందని వివరిస్తున్నారు. పిడికిలి పట్టును హ్యాండ్ డైనమోమీటర్ సాయంతో పరీక్షించుకోవచ్చని చెబుతున్నారు. చేత్తో పట్టుకోవటానికి వీలుగా ఉండే దీన్ని మధ్యలో నొక్కితే పిడికిలి బలమెంతో బయటపడుతుంది. ఇందుకోసం అరచేయి పైకి ఉండేలా మణికట్టును 90 డిగ్రీల కోణంలో వంచాలి.ఆ తర్వాత డైనమోమీటర్‌ను చేత్తో పట్టుకొని, మధ్యభాగాన్ని వీలైనంత వరకు నొక్కాలి.అనంతరం మీటర్ రీడింగును గుర్తించి,పిడికిలివదిలిపెట్టాలి.ఇలానే మరో రెండుసార్లు చేసి.. మూడు రీడింగుల సగటును లెక్కించాలి.ఇప్పుడు మరో చేత్తో కూడా ఇలానే డైనమోమీటర్‌ను నొక్కి, సగటు రీడింగ్ నమోదు చేసుకోవాలి.సాధారణ పిడికిలి పట్టు వయసు, లింగ భేదాన్ని బట్టి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. పురుషుల్లో 20-29 ఏళ్ల వయసులో 46 కిలోలుంటే.. 60-69 ఏళ్ల వయసులో 30 కిలోలు ఉంటుందని అంటున్నారు. అదే ఆడవారిలో 20-29 ఏళ్ల వయసులో 29 కిలోలు కాగా 60-69 ఏళ్ల వయసులో 23.5 కిలోలు ఉంటుందని వివరిస్తున్నారు. వీటిని బట్టి పిడికిలి బలమెంతో ఎవరికివారే అంచనా వేసుకోవచ్చు. టెన్నిస్ లేదా స్ట్రెస్ బంతిని నొక్కటం, చేత్తో వాహనాలు తుడవటం, బట్టలు ఉతికి పిండటం వంటి పనులతో పిడికిలి పట్టును పెంచుకోవచ్చని సూచిస్తున్నారు.పుషప్ సామర్థ్యం: పుషప్‌లు చేయడం వల్ల ఛాతీ, చేతులు, భుజాలు, కడుపు, వీపు కండరాలన్నీ ఒకేసారి పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు. శరీర పైభాగం బలంగా ఉంటే రోజువారీ పనులు సాఫీగా చేసుకోవచ్చని చెబుతున్నారు. వీటిని చేయడం వల్ల భంగిమ, కదలికలూ మెరుగవుతాయని వివరిస్తున్నారు. అయితే, ఒకసారి ఎన్ని పుషప్‌లు తీయగలరనేది శరీర పైభాగం బలాన్ని, కండరాల సామర్థ్యాన్ని అంచనావేస్తుందని వెల్లడిస్తున్నారు. కానీ ఎంత బాగా పుషప్‌లు తీస్తున్నారనేదీ ముఖ్యమేనని.. నేలకు చేతులు ఆనించి పుషప్స్ తీస్తే అసలు శక్తి బయటపడుతుందంటున్నారు.
ఇందుకోసం చేతులను చాచి, సరిగ్గా భుజాల కింద అరచేతులను నేలకు తాకించాలి.అనంతరం పాదాలను దగ్గరగా లేదా 12 అంగుళాల దూరంలో ఉంచి, కాలి వేళ్లను నేలకు తాకించాలి.ఈ స్థితిలో శరీర బరువు మొత్తం అరచేయి, పాదాల వేళ్ల మీదే ఉండేలా.. వెన్ను తిన్నగా ఉంచి బరువు వేళ్ల మీద సమానంగా పడేలా చూసుకోవాలి.ఇప్పుడు కిందికి చూస్తూ ఛాతీ నేలకు తాకించి, ఒక్క ఉదుటున శరీరాన్ని ఛాతీని పైకి లేపాలి.ఇలా రెండు సెకండ్ల పాటు కిందికి, ఒక సెకండు సేపు పైకి లేచేలా చూసుకోవాలి.సాధారణ వ్యక్తులు ఒకసారి 15-20 పుషప్స్ తీస్తే బాగానే చేస్తున్నారని అనుకోవచ్చని నిపుణులు అంటున్నారు.ఒకవేళ కాలి వేళ్ల మీద బలాన్ని మోపి, పుషప్స్ తీయటం సాధ్యం కాకపోతే మోకాళ్లను నేలకు ఆనించి లేదా గోడకు చేతులను ఆనించి అయినా చేయొచ్చని చెబుతున్నారు. బలం పెరుగుతున్నకొద్దీ పుషప్స్ సంఖ్య పెంచుకుంటూ రావాలని వివరిస్తున్నారు.
కింద కూర్చొని లేవటం: మనం సాధారణంగా నేల మీద కూర్చొని, సునాయాసంగా పైకి లేవటమూ బలానికి పరీక్షేనని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీర నియంత్రణ, సమన్వయ సామర్థ్యంతో పాటు కాళ్లు, వీపు, కడుపు కండరాల బలాన్నీ చూపుతుందని వివరిస్తున్నారు. మెట్లు ఎక్కటం, బింగీలు తీయటం వంటివేవైనా కాళ్ల బలాన్ని, కదలికలను పెంపొందిస్తాయని సూచిస్తున్నారు. యోగా కూడా శరీరం తూలిపోకుండా కాపాడుతుందని సలహా ఇస్తున్నారు. ఇంకా కుర్చీలో కూర్చొని లేవటం ద్వారానూ నడుము, కాళ్లను బలోపేతం చేసుకోవచ్చని చెబుతున్నారు.
ఇందుకోసం ముందుగా కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవాలి. ఆ తర్వాత పైకి లేవాలి. (పడిపోతే పట్టుకోవటానికి పక్కన ఎవరైనా ఉండేలా చూసుకోవటం మంచిది)ఇందులో వచ్చే మార్కులను బట్టి దీని సామర్థ్యాన్ని గుర్తించొచ్చని చెబుతున్నారు.మొత్తమ్మీద 10 మార్కులు సాధించటం లక్ష్యంగా పెట్టుకోవాలి.ఎలాంటి సాయం తీసుకోకుండా సునాయాసంగా నేలపై కూర్చొని, పైకి లేవగలిగితే పదికి పది సాధించినట్టేనని అంటున్నారు.అలా కాకుండా ఒక చేయిని, మోకాళ్లను నేలకు తాకించటం, ముంజేయి సాయం తీసుకోవటం, ఒక చేతిని మోకాలు లేదా తొడ మీద పెట్టుకోవటం, పక్కకు తూలటం వంటివి గమనిస్తే ఒక మార్కును తీసేసుకోవాలని చెబుతున్నారు. ఉదాహరణకు- ఒక చేతి సాయం తీసుకున్నా, మోకాళ్లను నేలకు ఆనించినా ఒక మార్కు.. రెండు చేతులను, రెండు మోకాళ్లను నేలకు ఆనించి లేస్తే 4 మార్కులు తీసేయాలని తెలిపారు.
గమనిక: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**టీ మీడియా, డిసెంబర్ 31, భువనగిరి:**
మెనూ ప్రకారం,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకంలో బాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలో నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేయడం జరిగిందని తెలిపారు.నాణ్యమైన వంట చేసిన ఏజెన్సీ సభ్యురాలు కవితను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ప్రతి రోజూ ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ సభ్యురాలను కోరారు. మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేస్తున్న ఏజెన్సీకి నిధులు త్వరలో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యను ఎలా బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీరు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలో చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే భవిష్యత్ బాగుతుందని విద్యార్థులకు హితబోధ చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జి. పి. ఏలో 10/10 సాధిస్తే ఎమ్మెల్యే తో విద్యార్థుల తల్లి దండ్రుల కు సన్మానం చేస్తూ, వారి సమక్షంలో సైకిళ్ళు బహుమతిగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి లో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నా రు. జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు.మంచిగా చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, ఉన్నత స్థానాలను చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. దాని వలన విద్యార్థులు చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అండాలు, ఫుడ్ కమిటీ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులు

- టీజీఎస్ ఆర్టీసీ వెల్లడి
- జనవరి 9 నుంచి 15 వరకు అందుబాటులో




**టీ మీడియా, డిసెంబర్ 31, హైదరాబాద్ బ్యూరో :**
సంక్రాంతి పండగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చేలా 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయం తీసుకుంది. అందులో 557 సర్వీసులకు అడ్వాన్స్ రిజర్వేషన్ సదుపాయం కూడా కల్పించింది. గత సంవత్సరంలో సంక్రాంతికి 4 వేల 484 ప్రత్యేక బస్సులు నడపాలని ముందస్తుగా ప్రణాళిక రూపొందించినా ప్రయాణికుల రద్దీ ఆధారంగా మొత్తం 5 వేల 246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6 వేల 432 ప్రత్యేక బస్సులను టీజీఎస్?ఆర్టీసీ ఏర్పాటు చేసింది.జనవరి 9వ తేదీ నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఆరాంఘర్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, గచ్చిబౌలి,బోయిన్‌పల్లి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయల్దేరనున్నట్లు టీజీఎస్?ఆర్టీసీ సంస్థ వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీ అనుగుణంగా మరికొన్ని ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను నియమించింది.మహిళలకు ఉచిత బస్సు అమల్లోనే ఉంటుందని స్పష్టం : హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలతోపాటు ఏపీకి కూడా ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు టీజీఎస్?ఆర్టీసీ తెలిపింది. ఆంధ్రప్రదేశ్?లో విజయవాడ, శ్రీశైలం, అమలాపురం, తిరుపతి, కాకినాడ, గుంటూరు, కందుకూరు, ఒంగోలు, నర్సాపురం, నెల్లూరు, పోలవరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఉదయగిరి, రాజోలు తదితర ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయి.రాష్ట్రంతోపాటు ఏపీకి నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా టీజీఎస్?ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు కూడా ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా ఆర్టీసీ ప్రణాళిక చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, సిటీ ఆర్డినరి, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లోనే ఉంటుందని టీజీఎస్ ?ఆర్టీసీ స్పష్టం చేసింది.